విషయము నెం:43.

తీ.క.నెం.1/81/డి1.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - కేటాయింపుల విభాగం స్థల కేటాయింపును తన సోదరుని పేర బదలాయింపునకు అనుమతి గురించి.

---

కీర్తిశేషులు శ్రీ రామగోపాల రాజు గారి భార్య శ్రీమతి బుచ్చి వెంకయ్యమ్మ గారి పేర మువ్వలవానిపాలెంలో ఎల్.ఐ.జి.104/5 స్థలమును నగరాభివృద్ధి సంస్థ వారు కేటాయించిరి. సదరు కేటాయింపుదారు రాలు స్థలము యొక్క తాత్కాలిక ధర చెల్లించి తన పేర 1986వ సంవత్సరములో రిజిష్టేషను చేయించు కొన్నారు.

శ్రీమతి జి.బుచ్చి వెంకయ్యమ్మ గారు వారి ధరఖాస్తు తే/10-04-1987దిలో తెలియ జేసినది ఏమనగా 1977వ సంవత్సరములో పోర్టు ట్రస్టులో పని చేస్తూ, తన భర్త శ్రీ జి. రామగోపాల రాజుగారు మరణించినారనియు ఆమె భర్త పోయిన పిదప చనిపోయిన వారి కోటాలో ఆమె తమ్ముడగు శ్రీ కె.ఆర్.వి.వర్మకు పోర్టు ట్రస్టు యాజమాన్యము వారు ఉద్యోగము యిచ్చినారనియు, మరియు ఆమె, మరియు ఆమె సంతానము తన తమ్ముడిపై ఆధార పడినట్లు తెలియజేస్తూ, తన ప్లాటు నెం.ఎల్.ఐ.జి.104/5 ను ఆమె తమ్ముడి పేర అనగా శ్రీ కె.ఆర్.వి. వర్మ పేర బదిలీచేయుమని కోరియున్నారు. బహుమతి పన్నును ఆదాయపు పన్ను శాఖ వారికి చెల్లించుటకు ఆమె అంగీకారము తెలిపి చేసి యున్నారు. శ్రీ కె.ఆర్.వి. వర్మ గారు తన యొక్క ఎఫిడవిట్‌ను అతని పేరునగాని, అతని భార్య పేరున గాని యిల్లుగాని, స్థలము గాని లేనట్లు ఈ ఆఫీసు కార్యాలయమునకు దాఖలు చేసి యున్నారు. ఈ బదలాయింపు ఆమె తమ్ముని పేరున చేసినచో ఆయనకు యిల్లు కట్టుకొనుటకు ఋణము లభించునని తెలియచేసిరి.

గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.113, ఎం.ఎ. తే/24-02-1984 దీ ప్రకారం కేటాయింపులో బదిలీలను అసలు కేటాయింపు దారుడు మరణించిన పిదప మాత్రమే బదలాయింపులను ఆమోదింప చేయవలయును. కాని మరణించిన శ్రీ రామ గోపాల రాజుగారి స్థానములో వారి బావ మరిది శ్రీ కె.ఆర్.వి. వర్మ గారికి పోర్టు ట్రస్టు ఆఫీసులో ఉద్యోగము యిచ్చిరి గాన యీ బదలాయింపు సరి అయినదిగా భావించుట జరిగినది.

కావున పై చెప్పిన కారణములచే ప్లాటు నెం.ఎల్.ఐ.జి. 104/5 మువ్వలవానిపాలెం లేఅవుట్‌లో శ్రీ కె.ఆర్.వి. వర్మ గారి పేర బదలాయించుటకూను కేటాయింపుదారుని బహుమతి పన్ను చెల్లించే షరతుపై ఆమోదము కొరకు కేటాయింపుల కమిటీ/నగరాభివృద్ధి సంస్థ ముందు నిర్ణయము కొరకు ఉంచడమైనది.

43

ఆమోదించడమైనది .

[signature]

అధ్యక్షులు.